HICON SERIES

CLASS 5 TERM-1

# తెలుగు భారతి

LESSON 3






CLICK HERE TO ACTIVATE

LESSON
PART 1

# 3. శతక నీతులు

1.

నిక్కమైన మంచి నీల మొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్లు తట్టెడేల ?
చదవ పద్యమరయ చాలదా యొక్కటి
విశ్వదాభిరామ వినురవేమ !

అర్థాలు : నిక్కమైన = స్వచ్ఛమైన, నిజమైన; నీలము = రత్నము; చాలు = సరిపోతుంది; తళుకు బెళుకు = మెరిసే; తట్టెడు = బుట్టడు;

భావము : మెరిసే రాళ్ళు బుట్టనిండా ఉండే కంటె స్వచ్ఛమైన జాతి రత్నము ఒకటుంటే సరిపోతుంది. ఎలాగంటే రసజ్ఞతతో కూడిన పద్యము చదవడానికి ఒకటి సరిపోతుంది కదా !

2.

బహుళ కావ్యములను పరికింపగా వచ్చు
బహుళ శబ్దచయము బలుకవచ్చు
సహనమొక్కటబ్బ చాల కష్టంబురా
విశ్వదాభిరామ వినురవేమ !

అర్థాలు : బహుళ = అనేక; కావ్యములు = గ్రంథాలు; పరికింపగా = పరీక్షింపగా; శబ్ద = మాటల; చయము = సమూహము; సహనం = ఓర్పు;

భావము : మనం అనేక గ్రంథాలను చదువవచ్చును. అనేకమాటలను పలుకవచ్చును. కాని ఓర్పును అలవరచుకోవడం చాలా కష్టమైన పని.

3.

అల్పబుద్ధివాని కధికారమిచ్చిన
దొడ్డవారినెల్ల తొలగగొట్టు
చెప్పుతినెడి కుక్క చెరకు తీపెరుగునా
విశ్వదాభిరామ వినురవేమ !

అర్థాలు : అల్పబుద్ధి = నీచబుద్ధికలవాడు; అధికారం = హోదా; దొడ్డవారు = మంచివారు; తొలగగొట్టు = పంపివేయు; తీపి = రుచి; ఎరుగుట = తెలుసుకొనుట;

భావము : నీచబుద్ధి కలవారికి అధికారము ఇచ్చినట్లైతే మంచి వారిని వెడలగొడతాడు. ఎట్లనగా రోజూ చెప్పులు తినే కుక్కకు చెరకు గడ ఇస్తే, దానిలో రుచిని గ్రహించలేదుకదా !

4. లావుగల వాని కంటెను
భావింపగ నీతిపరుడు బలవంతుండౌ
గ్రావంబంత గజంబును
మావటివా డెక్కినట్లు మహిలో సుమతీ !

అర్థాలు : లావు = శరీరబలం; భావింపగ = ఆలోచించగ; నీతిపరుడు = గొప్పవాడు; గ్రావం = పెద్దదగు; గజం = ఏనుగు;

భావము : శరీర బలము గలవానికంటె బుద్ధిబలము గలవాడే గొప్పవాడు. అట్లే పెద్దదగు ఏనుగును ఉపాయముచేత మావటివాడు లోబరుచుకొని ఎక్కును గదా !

5. అప్పిచ్చువాడు, వైద్యుడు,
నెప్పుడు నెడతెగక బారు నేరును, ద్విజుడున్
జొప్పడిన యూర నుండుము,
చొప్పడకున్నట్టి యూర జొరకుము సుమతీ !

అర్థాలు : ఎప్పుడు = ఎల్లప్పుడు; ఎడతెగక = తెంపులేక; పారు = ప్రవహించునట్టి; ఏరు = నది; ద్విజుడు = బ్రాహ్మణుడు; చొప్పడిన = ఏర్పడిన; చొప్పడక = ఏర్పడక; చొరకుము = ప్రవేశించకుము;

భావము : అప్పిచ్చువాడును, వైద్యుడును, తెంపులేక నీరు పారుచున్నట్టి నదియును, బ్రాహ్మణుడును గల ఊరిలోనే నివసించుము. ఇవి లేని ఊరిలో ప్రవేశించకుము.

6. ఆకొన్న కూడె యమృతము
తాకొంచక నిచ్చువాడె దాత ధరిత్రిన్
సోకోర్చువాడె మనుజుడు
తేకువ గలవాడె వంశ తిలకుడు సుమతీ !

అర్థాలు : ఆకొన్న కూడె = ఆకలి ఉన్నప్పుడు తిన్న అన్నము; తాకొంచక = ముందువెనుక చూడక; ధరిత్రి = భూమి; సోకు = బాధ; తేకువ గలవాడు = ధైర్యం కలవాడు; వంశతిలకుడు = కులమునందు శ్రేష్ఠుడు;

భావము : ఆకలిగా ఉన్నప్పుడు తిన్న అన్నమే అమృతము వంటిది. వెనుక ముందు ఆడక ఇచ్చువాడే దాత. ఆవేశమును ఓర్చుకొనువాడే మానవుడు. ధైర్యం కలవాడే కులము నందు శ్రేష్ఠుడు.

# అభ్యాసం

I. క్రింది ఖాళీలను పూరించండి.

1. తళుకు బెళుకు ................................................ తట్టెడేల.
2. ................................................ శబ్దచయము బలుకవచ్చు.
3. చెప్పుతినెడి కుక్క ................................................ తీపెరుగునా.
4. చొప్పడకున్నట్టి యూర ................................................ సుమతీ !
5. ................................................ గలవాడె వంశతిలకుడు.

II. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో జవాబులు వ్రాయండి.

1. ఎలాంటి రత్నము ఒకటి సరిపోతుంది?
2. మనం అనేకం ఏమి చదువవచ్చును?
3. కుక్కకు దేనిరుచి తెలియదు?
4. ఎలాంటి అన్నము అమృతము వంటిది?

III. సరైన సమాధానం గల అక్షరాన్ని బ్రాకెట్టులో వ్రాయండి.

1. ఏవి తళతళ మెరుస్తాయి ? ( )
   (క) రత్నాలు (గ) ఇసుక (చ) రాళ్లు
2. దేనిని అలవరచుకోవడం కష్టం ? ( )
   (క) కోపం (గ) సహనం (చ) ఈర్ష్య
3. నిరంతరం ప్రవహించేది ఏది? ( )
   (క) చెరువు (గ) కుంట (చ) ఏరు
4. ముందు-వెనుక చూడకుండా ఇచ్చేవాడు ఎవడు? ( )
   (క) దాత (గ) బ్రాహ్మణుడు (చ) మనుజుడు

IV. ఇతర వచనాలు వ్రాయండి.

1. నీతిపరుడు – ...................................
2. వైద్యుడు – ...................................
3. కావ్యాలు – ...................................
4. ద్విజుడు – ...................................

V. వ్యతిరేకపదాలు వ్రాయండి.

1. నిక్కము × ...................................
2. సహనము × ...................................
3. కష్టం × ...................................
4. అల్పబుద్ధి × ...................................

VI. క్రింది పదాలతో సొంతవాక్యాలు వ్రాయండి.

1. తళుకు బెళుకు : ..............................................................................................................

..............................................................................................................

2. సహనము : ..............................................................................................................

..............................................................................................................

3. వైద్యుడు : ..............................................................................................................

..............................................................................................................

4. అమృతము : ..............................................................................................................

..............................................................................................................

VII. క్రింది పదాలకు పర్యాయపదాలు వ్రాయండి.

1. నీలము = ...................................... ......................................
2. కావ్యము = ...................................... ......................................
3. బహుళ = ...................................... ......................................
4. ద్విజుడు = ...................................... ......................................

VIII. క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

1. దేనిని అలవరచుకోవడం చాలా కష్టము ?
2. అల్పబుద్ధి వానిని ఎవరితో ఎలా పోల్చారు ?
3. ఏవేవి శ్రేష్ఠమైనవి ?

## వ్యాకరణము

క్రియ : ఏదైనా ఒక పనిని గురించి తెలియజేసే పదాన్ని క్రియ అనియు, క్రియాపదమనియు అంటారు.

ఉదా : చదువుట, వ్రాయుట, తినుట, నవ్వుట మొదలైనవి.

మనము క్రియాపదాలను అదేవిధంగా ఉపయోగించము. క్రియా పదాలను కొన్ని మార్పులు చేసి ఉపయోగిస్తాము.

క్రియా పదాలు రెండు రకాలు : 1. అసమాపక క్రియాపదం
2. సమాపక క్రియాపదం